# ప్రేమ లేని పెండ్లి ప్రాణాంతకము

నాయని శేషాచలరావుగారు బి. ఏ.

(ఏకాంక నాటకము)

రంగము ౧. శయనమందిరము.

[శయనమందిరము అలంకరింపబడియుండును. దంతపుకోళ్ల మేజా. మేజాపై అమర్చబడిన తిరుగుటద్దము. విడియములు చుట్టియున్న బంగారుపళ్లెరము, పెండలుగాగలవి మేజాపైయుండును. మేజాపై స్టాండు ఎలక్ట్రిక్ దీపమొకటి ప్రకాశమానముగ కాంతు లీనుచుండును. మేజాముందు రెండు రోజ్‌వుడ్ కుర్చీలు అమర్చబడియుండును. రాత్రి పది గంటలు.]

ప్ర॥ వకుళమాల (పలుచని పొడుగాటిలేమ. రంగు చేవ తారినచందనపుబొమ్మరంగు. వయస్సు పదునెనిమిది సంవత్సరములు.) వెనువెంట దాసి పూల పళ్లెముతో.

వకుళ:—(భుజమువద్ద తడుముకొనుచు) చూడు రాగం! ఇక్కడేదో గ్రుచ్చుకుంటూవుంది.

రాగం:—(ఆవిడ భుజమును తడుముచు) ఏమీ లేదమ్మా. జాకెట్టు మడతపడింది. (సర్దును) అమ్మా! అవును గాని, యిదేమి జాకెట్టమ్మా. ఎప్పుడో పూర్వోత్తరముది. పెట్టిలో నలిగి నలిగి వుంది.

వకుళ:—(కొంచము కోపముతో) అయితే నీయిష్టమంటావా, మాఅమ్మ యిష్టమంటావా?

రాగం:—అయ్యో. ఎంత మాటన్నారు. మీయిష్టం కాక నాయిష్ట మంటానమ్మా. నలిగిన జాకెట్టు, యీ కాలపుదానికి తగదని అట్లా చెప్పాను కాని మీయిష్టంకాక నాయిష్ట మెందుకవుతుందమ్మా?

వకుళ:—కాదే, అది అచ్చివచ్చిన జాకెట్టే!

రాగం:—అలాగా అమ్మా! నాకు తెలియక వద్దన్నాను. క్షమించండి. (పరిశీలించి వకుళను చూస్తూ) వుండమ్మా! యీ పైటపిన్ను తలక్రిందుగా పెట్టించినదెవరు? (పైటపిన్నును సరిగా పెట్టుతూ.) నాగం పెట్టిందా!

వకుళ:—కాదే. నేనే పెట్టుకున్నాను.

రాగం:—ఇదేమిటమ్మా! అయ్యగారిని చూస్తే, ఆయన వన్నెలవిసనకర్రలాగ తయారవుతారు. మీరేమో కుచ్చుల జాకెట్టుతోటి, బొంతకోకతోటి, ముక్కున అడ్డబాసతోటి, గుండ్లులాటి జాకాలతోటి ఎప్పటో పూర్వకాలపుమనిషిలాగ ముస్తాబవుతారు. చిలక్కుచిలకలాగ తయారవాలె. గోరింకకు గోరింకలాగ తయారవాలె.

వకుళ:—చాల్లే. ఇక ప్రసంగం కట్టిపెట్టు.

రాగం:—చిత్తం.

వకుళ:—రాగం! నాకేమో భయంగావుందే.

రాగం:—కాదమ్మా! మరి. మొదటిదినం కదూ. నాకూ మొదటినాడు (సిగ్గు నభినయించుచు) అపరిమితమైన భయం వేసిందమ్మా. రెండవనాటికి సగం నయం. మూడవనాటికి నిర్భయం. ఆతరువాత స్వయం.

వకుళ:—వుండూ. ఏకో కాలిజోడు చప్పుడవుతూ వుంది.

రాగం:—అవునమ్మోయి.

ప్ర॥ (చలచల) దివాకరరావు.

[వకుళ, దాసివెనుక దాగబోవును. దాసి తప్పించుకునిపోయి గదికిపైన గొళ్లెము వేయును.]

దివా:—(వకుళమాలను చూడకయే పోయి మంచముపై పవళించును)

వకుళ:—[భయవిభ్రమములతో దివాకరరావువంకజూచి నిట్టూర్పు వదలును. పరుండి నిదురపోవుచున్న దివాకరరావు కదలడు పడుకున్నవానివలె నటించును. వకుళకు భయము భ్రాంతి. చెమర్చును.]

752

(తనలో) ఎంత మూర్ఖత్వము. (నిట్టూర్పు) నేను ముందు పలుకరింపవలెననియా వుద్దేశము... లజ్జా విహీనురాలనై నేనే పలుకరింపవలెనా ముందు! ఇంతవరకు నిలచియున్నను క్రేగంటనయిన నను జూడకుండెను గదా... మగవారికింత పంతము తగునా? యుక్తాయుక్తముల విచారింపరా? ఆడుదానను, మొదటిదినమున నేనుని పోయి 'నాథా! నేను వచ్చితి...' యని ప్రార్థేయపడవలెను. ఎంత అసంభవము. ఎంత నీచత. ఎంత రోత... పలుకరింపకున్న ఏమగునో. 'ఆడుదానికింత పట్టా' అనునేమో! ఇందువల్ల మరింత మూర్ఖత వాటిల్లునేమో. అవును యిదియును నిజమే. ఏది ఎటులున్నను మగవానికి స్త్రీ లోకువ. వారిపంతము నెగ్గునుగాని స్త్రీలపంతము నెగ్గుట అరుదు. ఇప్పుడు పలుకరింపకున్నచో నాపై నీర్ష్య ఎక్కువగునేమో. లేనిపోని అంతఃకలహములకు చోటిచ్చిన దాననౌదునేమో...

ఏమయినను పలుకరించుట తప్పనట్లు తోచుచున్నది. లజ్జా విహీనురాలనైయ్యే పోయి పలుకరింపవలెను... (రెండడుగులు ముందునకు బెట్టి. ఆగి, పోలేక మరి మూడడుగులు వెనుకకు పెట్టును)... ఛీ.ఛీ. నే పోజాలను. కానున్న దేమయిన కానిమ్ము. సిగ్గు విడచి నేనేమని పోయి పలుకరింతును? అతను పలుకకున్న—నగుబాట్లు, అప్రతిష్ఠ. అయ్యో! ఏమి చేయుటకును తోచకున్నది. అనురాగము ముందుకీడ్వ సిగ్గు వెనుకకు లాగుచున్నది. ఇందున కుపక్రియ యేమైన నుండునా!

(ఆలోచించి) అయిన నీవిధముగ జూచెద.

(ప్రకాశముగా) అబ్బబ్బా. తేలు. తేలు. కుట్టింది. రాగం! రాజ. ఎక్కుతూవుందే విషం (దినాకరరావు వొకకంట చూచుచునే)... బాధ. బాధ.

(తేలుకుట్టినట్లు అభినయించును.)

దినా:—(వకుళను చూడకుండనే. యథోక్తిగా) ఎందుకట్లెలకుగూడ తేలుకుట్టునా.?

వకుళ:—(యథోక్తిగా) ఎందుకట్టవరు?

దినా:—(యథోక్తిగా). ఏమోనన్న వారే.

వకుళ:—(గగుర్పాటు)... ఎందుకట్ట నెటుల పెండ్లి చేసుకుంటిరి?

దినా:—(యథోక్తిగా) చూడకయే.

వకుళ:—వినలేదా?

దినా:—(యథోక్తిగా) వినకేమి? వింటిని.

వకుళ:—(యథోక్తిగా) ధనాశనా!

దినా:—(యథోక్తిగా) ఆహా. అదే నిజమే.

వకుళ:—(యథోక్తిగా) ధనమేనా ప్రేమకు సోపానము.

దినా.—(యథోక్తిగా. కోపమున). అధిక ప్రసంగము వలదు. నాకు తెలియదు. నీతండ్రి వడుగుము. నా తాళి వడుగుము.

ప్ర॥ నలుగురైదుగురు దాసీలు.

దాసీలు:—ఏమమ్మా! సంగతేమిటి?

ఒకదాసి:—ఎక్కడమ్మా! కుట్టింది.

వకుళ:—ఇక్కడే... ఇక్కడే... (కాలి బొటన వ్రేలిని చేతితో చూపుచు. ఒకమారు ఒకచోటు చూపును. రెండవమారు యింకొకచోటు చూపును.)

ఒకదాసి:—ఏమిటమ్మా! ఇక్కడొకమారు చూపుతావు. ఇంకొకమారు యింకొకచోటు చూపుతావు...

ఇంకొకదాసి:—(తేలుకై వెదకుచు) ఏదమ్మా ఎక్కడా కనుపించదే ముండా తేలు!

దినా:—(యథోక్తిగా) దొంగతేలు, యింకెలా కుట్టుంది?

వకుళ:—(యథోక్తిగా) నిజం తేలు, హృదయంలో నే కుట్టింది.. (నిట్టూర్పు)... అబ్బా. ఇక్కడనుంచి నన్ను తీసుకుపొండే. [నిష్క్రమించును.

రంగము—౨.

అదే శయనమందిరము.

ప్ర॥ వకుళమాల (విచారముతో)

వకుళ:—(తనలో) మొదటి రాత్రి ముచ్చటలం.

753

ముద్దుగా గడిచిపోయినవి. ఇది రెండవరాత్రి... పాడు స్త్రీజన్మం ఎత్తేకన్న పశువై పుట్టే చాలా మంచిది. ధనమును చూసి పెండ్లి చేసుకునే వాళ్లు కొంతమంది... డాబును చూసి పెండ్లి చేసుకునే వాళ్ళు కొంతమంది...ఇదుగో జోళ్ల చప్పుడు. ఇవాళ ఏగ్రంథం వ్రాసి పెట్టాడో భగవంతుడు.

ప్ర॥ దివాకరరావు దాసీదానితో (దాసిదాని భుజమున చేయివేసుకుని జాయింటుగా నడుస్తూ.)

వకుళ:—(పెద్ద నిట్టూర్పు)

దాసి:—(దివాకరరావు చేయిని తన భుజంమీద నుండి తొలగించఁ బోవును.)

దివా:—(బలవంతమున చేతిని దాసి భుజాన్నమోపి) ఏమిటి భయం! (దాసీని దగ్గరకు లాగును.)

దాసి:—(మెల్లగా) వుండండి. అమ్మగారున్నారు.

దివా:—(గట్టిగా) అమ్మగారెవరు. నేను అయ్యగారిని. నీవు అమ్మగారువు. (వకుళను చూపుచు) అది నీదాసి...ఏదీ పిలువు. "వకుళముండా! దాసీముండా! యిలా రావే" అని.

దాసి:—(భయపడును.)

దివా:—పిలువు నీకు భయమేమిటి? నేను వున్నానుగా (ముద్దుపెట్టుకుని, బలవంత పెట్టును.)

దాసి:—(సన్నని గొంతుకతో) వకుళముండా దాసీముండా. ఇలా రా.

వకుళ:—(నిలువున నీరగును)

దివా:—శబాష్. ఏదీ ముద్దు (ముద్దు పెట్టుకొనును)

వకుళ:—(తెరిపిలేని కన్నీటితో తనలో) నేటికిట్టి మాట విందువని కలనైన తెలుగనైతిని. తుచ్ఛదాసి నామగని ప్రాపుగొని వహ్నివిధి పరిహసింప నెటుల సతీవినై యుంటినో తెలియకున్నది. ఔరా కాలమహిమ. మాకూడు తిని మా కూడిగములు చేయు దాసిదానికా నేను దాసిని? గ్రుడ్డుపోయి పిల్లను వెక్కిరించెనను సామెతే నేటికి స్థిరపడినది కదా...ఛీ. దీని నూరక ఏల నిందింపవలెను. అనిపించినవారి ననవలెను. అగ్నిసాక్షిగ పెండ్లాడి నన్ను, 'వకుళముండా' అని తుచ్ఛ దాసిచే పిలిపించి మురియుచున్న అమహా వక్త ననవలెను. ఇట్టి దయాశూన్యులగు పతులు ప్రపంచమున నుందురా? నాపరాధమము తన పరాధమము కాదా? దయ, ప్రేమ, ధనాశులగు పతులకుండేల యుండును?

దివా:—(వకుళ నుద్దేశించి) ఓయి. తెలసినదా. ఇదుగో విసనకఱ్ఱ.

వకుళ:—(తనలో ఛీ. ఇట్టిచోట మననుండరాదు. [తలుపుతీసుకొని పోబోవును.]

దివా:—(చేయిపట్టి లోనికీడ్చి) ఎక్కడికి పోయేది. ముందు విసరి మాట్లాడు.

వకుళ:—ఏటి నిర్బంధము.

దివా:—నిర్బంధమో. సద్గ్రంధమో మాకు తెలియదు. ముందు విసిరి మాట్లాడు...(దాసితో) ఏమి వూరుకుంటావేమి, పోతూవుంటే. ముందు విసరమను.

దాసి:—(విసనకఱ్ఱ వకుళ కందించును.)

వకుళ:—(పీనన జారవిడచి)...రాగం! పుష్పం! సరోజనీ!

ప్ర॥ నలుగురైదుగురు దాసీలు.

వకుళ:—(దివాకరుని కౌగిలిలో వున్న దాసీని చూపుచు.) ఇదుగో. దానినీడ్చి మన బంగాళా కవతలకు పారద్రోలుడు. ఇది నాఆజ్ఞ.

దివా:—(పెద్ద నవ్వు నవ్వి) "నీ ఆజ్ఞ!" ఆహాహా. నీఆజ్ఞగా! (దాసీల నుద్దేశించి) ఇదుగో మీకే చెప్పడం. దీని (వకుళను చూపుతూ) కేమన్నా సహాయం చేశారంటే మీబుఱ్ఱలు చితుకపొడుస్తాను. ఇలారండి మనకుంతా వొకటి. అది మన మెట్లా చెబితే అట్లా పడుండాలె.

దాసీలు:—(ఒకరిమొగము నింకొకరు చూచుకొందురు. దివాకరరావును చేరుదురు.)

754

వకుళ:—(దుఃఖమున) ఇది ఏటి యోగడము!

దివా:—ఇది ఏమి వాగడము. నీ వేమన్నను నీ తండ్రీ కాస్తా బుద్ధంగుమను వరకును, వేచియుండవలెను. (దాసీలతో) ప్రస్తుతము దీనిని పోనీయకుడు. కట్టి పడవేయుడు.

దాసీలు:—(అటుల జేయుదురు.)

దివా:—(కూడవారికి సహాయపడును.)

[తెర వ్రాలును.

రంగము 3.

ఒకహాలు.

[తెరఎత్తగా కూరమాంబ (వకుళతల్లి ఏబదిసంవత్సరముల ఒడిముసలిది) మంచముపై కూర్చుండి యుండును. చెంత వకుళమాల విచారమున కూర్చుండి యుండును.]

వకుళ:—అమ్మా భరింపరాని వేదన.

కూర:—ఎవరిది.

వకుళ;—మనది.

కూర:—నీదేమో నాదికాదు!

వకుళ:—అవును నాదే. ఇచ్చినదిమీరు అనుభవించునది నేను!

కూర:—(కొంచెము విసుగుతో) మేము యిచ్చిందేమిటి నీవు అనుభవించేదేమిటి.

వకుళ:—ప్రేమలేని మగనిని మీరు చేకూర్చితిరి. భరింపలేక నేను అనుభవించుచుంటిని.

కూర:—(కోపముతో) ఏమి! భర్తను భరింపలేని దాని నిన్నొక్కతెనే చూసినాను. దొరక్క దొరక్క దొరికితే వున్న భూములంతా వ్రాసి యిచ్చి కుదిర్చాము.

వకుళ:—ఇట్టి వివాహముకన్న పూరుకున్న పుత్తమముకదా!

కూర:—ఇప్పు డేమివచ్చింది లోటు?

వకుళ:—అమ్మా కోప పడకుము. లోటే. తల చితుకని పోటే. చనికిరాని మోటే అయినది నా బ్రతుకు.

కూర:—నీబ్రతుకేమిటి నాబ్రతుకూ అట్లాగే ఏడుస్తూవుంది.

వకుళ:—నీబ్రతుకు కేమమ్మా.

కూర:—నీబ్రతుకు కేమొచ్చిందమ్మా అయితే. వేలకువేలు కట్నంపెట్టి, వున్నదంతా ఊడ్చిపెట్టి, జమీఅంతా వ్రాసిపెట్టి పెండ్లిచేస్తే ఏమిటి యిట్లా వగలు కుడుస్తావు?

వకుళ:—కోరి వురి తెచ్చుకున్నట్లయినది.

కూర:—(కోపముతో) ఎవరికి వురి.

వకుళ.—నాకే నాకంఠానికే! బిగినుకుంది—పెండ్లి త్రాడు!!

కూర:—అయితే ఏమంటావు. పెండ్లి చెయ్యకుండావుంటే బైరాగిముండలాగ వుండివుందునంటావా ఏమిటి.

వకుళ:—ఆబ్రతుకన్నా కొంతనయమే ప్రేమలేని మగనితో కాపురం చేసేదానికన్న!

కూర:—చంపేస్తున్నావేమిటి?

వకుళ:—మీతో నాలుగుమాటలు చెప్పడానికేవచ్చితిని. కడసారి మాటలవి.

అమ్మా! పెద్దలగు మిమ్మ దూషింపరాదు. మీరు నా పెండ్లి విషయములో మహా ఘోరమొనరించితిరి. ప్రేమలేని వరునకిచ్చి నాకు ప్రళయాంతకము గల్పించితిరి. అనురాగములేని సంసారమెటుల వృద్ధినొందునా అను తలంపు మీకు లేదయ్యెను. ఎవరినో తీసుకునివచ్చి పెండ్లిచేయుటయా ప్రధానము? కన్నులమూసి గంపనెత్తిని బెట్టుటయా ప్రపంచధర్మము? శాస్త్రసమ్మత వివాహమన సరిగకొంగులు ముడిపెట్టుటతో నా సరిపోవును? వరు డెట్టివాడో ఎట్టి సుగుణసాంప్రదాయుడో వధువునకు తెలియదు. వధువు ఎట్టిదియో, రూపవతియో, కురూపియో, సుగుణవతియో, మనోజ్ఞయో వరునకు తెలియదు. ముడిపెట్టుటయే ప్రధానమని మాకు ముడి పెట్టితిరి.

755

అందున గల్గు పర్యవసానము నాలోచింపరైరి. ఇది మంచి ఇది చెడ్డ యను విచారణ మీకు లేద య్యెను. 'దున్నపోతు యీనినదన దూడనుగట్టు' అను సామెతగ కేవిలరి వైవాహిక విషయమున, గంపమూగి చేరమాడు పండ్లచేరము లయినవి యీనాటి పెండ్లిచేరములు, ధనము నాశించి వచ్చు వరులు, పొలముల వ్రాసియిమ్మని పీకు పెండ్లికొడుకులు, సమభాగములకై మామల నిర్బంధపెట్టు అల్లుండ్రు, దయాశూన్యులగు పతులు,... చెలరేగి, దయ, అంతరంగిక ప్రేమ, అనురాగము, అన్యోన్యత, మొదలుగాగల సౌర భ్యముల దెగటార్చి దేశమునకే గాక లోకమున కంతయు నపకీర్తి సంఘటిల్ల జేయుచున్నారు.

శూర:—ఏమిటీ గోల!

వకుళ:—గోల కేమున్నది? ఇది జరుగుచున్న సంగతి. (మొలలో దాచిన బాకుతీయును)

శూర:—ఏమే. అదేమిటి... బాకెందుకు... నన్ను పొడుస్తావా ఏమిటి...(వణుకు)...

ప్ర॥ దాసి

[వకుళ పొడుచుకొనబోవగా దాసి ఆపును. వారికి బాకుకై పెనగులాట. తెరలో పెద్దమ్మగారి పని అయిపోయిందని కేకలు.]

ప్ర॥ దివాకరరావు.

దివా:—(దాసీని విడిపించి తాను వకుళతో బాకు లాగ పెనుగులాడును. పెనుగులాటలో దివాక రునికి గాయముతగలి క్రిందపడును... బాకు క్రింద పడును.)

వకుళ:—ఆ! ఆ! ఆ దెబ్బ మీకు తగిలినదా... ఇదుగో నేను గూడ మిమ్ముల ననుసరించు చున్నాను. ఆగుడు.

[బాకు నందుకొని తాను పొడుచుకుని నేల గూలును.]

శూర:—(కన్నీటితో) దాసీ యిదేమి ప్రారబ్ధమే?

రాగం:—అమ్మా! ప్రేమలేని పెండ్లి ప్రాణాంతక మని తెలియదా!

[తెర వ్రాలును.]

---

# గగనగామి

గగనగమనానురక్తి పై కెగయునపుడు
శోకజాచ్చెను శబ్దంబు శ్రవణములకు
లోకబంధంపు తెగ త్రెంపు ప్రేమోత లేమొ?
బరువుకాజొచ్చె దేహంబు పై కెగయుకొలది
భవబంధబంధితంబగుటనేమొ?
ఎట్ట కేలకు జేరితి నెగిరి ఎగిరి
అఖిలసౌఖ్యప్రదమైనన భ్రతలము.
ఆక తిమిరంబునలు దెసలలముకొనిన

శ్రీమతి కూచి బాలాత్రిపురసుందరిగారు

అవనిజూడగ నాకధమముగ దోచె.
మధ్యనున్నట్టి మేఘమండలముజూడ
మహిని గప్పిన మాయజాలంబువోలె
గోచరించెను గగనగామికి నాకు.
గ్రోలితిని నేను గంధర్వగానరసము
ఆనితిని నేను అమరుల అమృతపాత్ర
విహరించునపుడేను వియత్తలమును
మొలచుచున్నట్టి తారకల్ ముదముగూర్ప.

756